సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం 16 నవంబర్ 2023 పేజీలు 8

# తెలంగాణాకు శత్రువు కాంగ్రెస్ పార్టీయే... సీఎం కెసిఆర్









నిజామాబాద్/ ఎడపల్లి, నవంబర్ 15(సూర్య న్యూస్)నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బోధన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.మూడోసారి అసెంబ్లీ ఎన్నికలకు వెళు_తున్నాం. ఈ దేశంలో ఇంకా కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు. ఇంకా కూడా కులం, మతం పేరిట కొట్లాటలు, పంచాయితీలు, ఝూటా వాగ్దానాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడి జరుగుతుంది. దీనికి కారణం ఏంటంటే ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాకపోవడం. ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నాయి. మనం కూడా అలా బాగుపడాల్సిన అవసరం ఉంది అని కేసీఆర్ పేర్కొన్నారు.

**మంచి గవర్నమెంట్ రాకపోతే ఐదేండ్లు లేనిపోని ఇబ్బందులు**

ప్రతి ఎన్నికలో ప్రతి పార్టీకో మనిషి నిలబడుతారు. బీఆర్ఎస్ తరపున షకీల్ బాయ్ నిలబడ్డాడు. కాంగ్రెస్ తరపున ఒకాయన నిలబడ్డాడు. బీజేపీకి కూడా ఒకరు ఉంటారు. ఇండిపెండెంట్ ఒకరిద్దరు ఉండొచ్చు. ఈ అభ్యర్థుల గురించి ఆలోచన

మిగతా 2వ పేజీ లో...

## కేసీఆర్ సారధ్యంలోనే తెలంగాణ సుభిక్షం

**కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మళ్లీ దుర్భిక్షం**

**బీఆర్ఎస్ అంటే బడుగులు, రైతుల సంక్షేమం**

**-కాంగ్రెస్, బీజేపీలది అవినీతి, ఆరాచ కత్వం**

**-ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటులేదు**

**-కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏనాడైనా మీ గ్రామాని కొచ్చారా?**

**-ఒక్కసారైనా మిమ్మల్ని కలిసి ఎలా ఉన్నారని అడిగారా?**

**-అభివృద్ధి, సంక్షేమంతో కాంగ్రెస్, బీజేపీలకు ఏమైనా సంబంధం ఉందా?**

**-నేను మీ బిడ్డను, మీ సేవకుడిని**

**-పదేళ్లుగా నియోజ కవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నా**

**-ఆర్మూర్ అభివృద్ధి రథం ముందుకు సాగాలంటే మళ్లీ నన్ను దీవించండి**



నిజామాబాద్ ,నవంబర్ 15 (సూర్య న్యూస్)సీఎం కేసీఆర్ సారధ్యంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మళ్లీ దుర్భిక్షం తాండవిస్తుంది అని బీఆర్ ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామంలో బుధవారం పెద్ద ఎత్తున 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించిన జీవన్ రెడ్డి ఇంటింటికి వెళ్లి మళ్లీ బీఆర్ఎస్ కే పట్టం కట్టాలని, తనను మరోమారు గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఆయనకు ఉమ్మెడ గ్రామ ప్రజలు నీరాజనాలు పట్టారు. డప్పు,వాయిద్యాలు,మేళ తాళ్లాలతో ప్రజలు మంగళ హారతులు పట్టారు. మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలతో కేరింతలు కొడుతూ తమ అభిమాన నేతను అక్కున

మిగతా 2వ పేజీ లో...

## నేతన్నకు మేమున్నాం. నన్ను గెలిపియండి మి సమస్యల నీ ముందుండి తీరుస్తా..



నిజామాబాద్ ,నవంబర్ 15( సూర్య న్యూస్)నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ మున్నూరు కాపు కళ్యాణమండపంలో పద్మశాలి సంఘం సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారుతెలంగాణ రాష్ట్రంలో "చేనేత ప్రభుత్వం" అధికారంలోకి రాబోతుందన్నారు రాష్ట్ర కేంద్రంలోని మోదీ .కెసిఆర్ .ప్రభుత్వాలు చేనేతలకు ఉరితాళ్లు

మిగతా 2వ పేజీ లో...

## నేతన్నకు మేమున్నాం. నన్ను గెలిపియండి



మిగుల్చుతున్నాయి అని తెలిపారు.మైనా సలహాలు సూచనలు వుంటే చెప్పండి అవి కూడా చేస్తాం. రాబోయేది మీ ప్రభుత్వం.. మీరు ఎన్నుకాబోతున్న ప్రభుత్వం. మీరు మనస్ఫూర్తిగా నాకు మద్దతు మీరిస్తేనే మాకు పదవులు..వస్తాయి అందుకే నేతన్నకు చేయూతలో ముందు వరుసలో ఉంటాను. ఎవరైనా నేత కార్మికుడు దురదృష్టవశాత్తు చనిపోతే వారం రోజుల్లో వారి కుటుంబాలకు ఆదుకునే పథకాలు తీసుకువస్తాంబిఆర్ఎస్ ప్రభుత్వం పద్మశాలీలకు ఐదు సీట్లు కేటాయిస్తామని మోసం చేసిందన్నారు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారుఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ పద్మశాలిలకు సముచిత స్థానం కల్పించింది రాబోయే రోజుల్లో మీ సమస్యలను చూస్తామని హామీ ఇచ్చా రుఅదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నెలా మహిళలకు రూ. 2500 అందిస్తామని చెప్పారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందజేస్తామన్నారు. గృహ జ్యోతి ద్వారా ప్రతీ ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు.

తెలంగాణలో దొరలపాలనను సాగనంపి. ప్రజా తెలంగాణను ఏర్పాటు చేసుకుందామని పిలుపునిచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని వెల్లడించారు

# తెలంగాణాకు శత్రువు కాంగ్రెస్ పార్టీయే... సీఎం కెసిఆర్

చేయాలి. మంచి చెడ్డవారు ఎవరు అని ఆలోచన చేయాలి. అభ్యర్థుల వెనుక ఉండే పార్టీల గురించి ఆలోచన చేయాలి. ఇక్కడ ఏ ఎమ్మెల్యే గెలిస్తే అక్కడ ఆ గవర్నమెంట్ ఏర్పడతుంది. మంచి గవర్నమెంట్ రాకపోతే ఐదేండ్లు ఏం చేయలేం. లేనిపోని ఇబ్బందులు వస్తాయి. ఏ పార్టీకి అధికారం ఇస్తే ప్రజల గురించి ఆలోచించారని ఆలోచించి ఓటేయాలి. ప్రజలు గెలవనంత వరకు దేశం అనుకున్నంత ముందుకు పోదు అని కేసీఆర్ స్పష్టం చేశారు.

**ఆ చిన్న తప్పుకు 58 ఏండ్లు కొట్లాడాల్సి వచ్చింది**

బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల హక్కులు, నీళ్లు, నిధుల కోసం. కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు అధికారంలో ఉంది. మరి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో, 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో ఆలోచించాలి. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందేవరు..? తెలంగాణ మనది మనకు ఉండే. మంచి పంటలతోని, నిజాం రాజులు, కాకతీయ రాజులు కట్టించిన ప్రాజెక్టులు, చెరువులతో చాలా బాగుండే. తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఏపీలో కలిపితే ఆ చిన్న తప్పుకు 58 ఏండ్లు కొట్లాడాల్సి వచ్చింది. 1969లో 400 మందిని కాల్చేశారు. నేను ఉద్యమం మొదలుపెడితే మీరంతా కలిసివచ్చారు. బోధన్‌లో నెలల తరబడి నిరాహార దీక్షలు జరిగాయి అని కేసీఆర్ గుర్తు చేశారు.

15 ఏండ్లు ఏడిపించి మోసం చేసే ప్రయత్నం చేశారుదుర్మార్గమైన కాంగ్రెస్ నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువే. 2004లో పొత్తు పెట్టుకుంటామని వచ్చారు. తెలంగాణ ఇస్తారని నమ్మి పొత్తు పెట్టుకున్నాం. 2004లో గెలిస్తే 2005, 2006లో తెలంగాణ ఇవ్వలేదు. 15 ఏండ్లు ఏడిపించారు. మోసం చేసే ప్రతయ్నం చేశారు. బీఆర్ఎస్ పార్టీని చీల్చి ఎమ్మెల్యేలను కొనే ప్రయత్నం చేశారు. ఉద్యమాన్ని మొత్తం ఆగం పట్టించి మరోసారి ద్రోహం చేసే పరిస్థితి చేశారు. 15 ఏండ్లు ఏడిపించి, వందల మందిని పొట్టను పెట్టుకుని తెలంగాణ ఇచ్చారు. పదేండ్ల నుంచి బీఆర్ఎస్ ఏం చేస్తుందో మీరు చూస్తున్నారు. నిజాం సాగర్ నిజాం రాజు కట్టిన ప్రాజెక్టు ఇది. 1934లో మొదలు పెట్టి కట్టారు. బాన్సువాడ, బోధన్, ఆర్మూర్ వరకు నీళ్లు పారి డిచ్‌పల్లి వరకు సస్యశ్యామలంగా ఉండే. తెలంగాణ రాష్ట్రంలో నంబర్ వన్ జిల్లా ఏందంటే లక్ష్మి ఉండే జిల్లా నిజామాబాద్ అని పేరుండే. నిజంగానే లక్ష్మి దేవి ఉండే. కానీ సమైక్య రాష్ట్రంలో మాయమైంది. నిజాంసాగర్‌ను ఎండబెట్టి.. మీద కట్టిన సింగూరు ప్రాజెక్టును హైదరాబాద్‌కు గంపగుత్తగా మంచి నీళ్ల కోసం ఇచ్చి పంటలు ఎండబెట్టారు. రైతులు బాధపడ్డారు. మీరు ప్రత్యక్షంగా అనుభవించారు. సింగూరు నుంచి నీళ్లు రావాలని నిజామాబాద్ కలెక్టరేట్‌లో ధర్నాలు చేసిన పరిస్థితి చూశామని కేసీఆర్ తెలిపారు.

**నిజాంసాగర్‌కు పూర్వ వైభవం వచ్చింది**

కానీ తెలంగాణ వచ్చిన తర్వాత నిజాంసాగర్‌కు పూర్వ వైభవం వచ్చింది. పాత నిజాంసాగర్ ఎట్లుండనే ఇప్పుడు సాగర్ అలా తయారైంది. నిజాం సాగర్ 365 రోజులు నిండే ఉంటది. మీ పంటలకు ఎటువండి డోఖా ఉండదు. దాన్ని కాళేశ్వరం ప్రాజెక్టుకు లింక్ చేసుకున్నాం. సింగూరు నీళ్లను హైదరాబాద్‌కు బంద్ చేసినం. హైదరాబాద్‌కు గోదావరి నుంచి నీళ్లు తెచ్చాం. కాళేశ్వరం జలాలు మల్లన్న సాగర్ జలాలు మీకు వస్తాయి. పాత నిజామాబాద్ ఎలా కళకళలాడిందో మళ్లా అట్లనే ఉంటుంది. 58 ఏండ్ల తర్వాత బీఆర్ఎస్ సాధించిన విజయం ఇది అని కేసీఆర్ తెలిపారు

.సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయం : ఎమ్మెల్సీ కవిత రాష్ట్రమంతా పింక్ వేవ్ కనిపిస్తోందని, మూడో సారి సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చి దక్షిణాదిన తొలిసారి హాట్రిక్ సాధించి రికార్డు సృష్టిస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ప్రజలు గర్వంగా కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ను గెలిపించాలన్న ఆశతో ఉన్నారని పేర్కొన్నారు. బోధన్ ప్రజా ఆశీర్వాద సభలో కవిత పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అంటే అభివృద్ధికి గుర్తు. కేసీఆర్ అంటే ప్రేమకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు.గులాబీ జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమానికి బయలుదేరినప్పుడు ఇదే కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అందరూ పిడికిలి ఎత్తి ఉద్యమం చేస్తున్నప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బందూక్ పట్టుకొని ప్రజల మీదకి పచ్చిన విషయాన్ని మరిచిపోతారా అని అడిగారు. రైతుబంధును రైతులకు బిచ్చమేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని, పెన్షన్లు, బీమా వృథాగా ఇస్తున్నామని కూడా అంటున్నారు.అధికారంలో లేనప్పుడే ఇంత అహంకారంతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ రేపు పొరపాటున అధికారంలోకి వస్తే కనీసం ప్రజలను పట్టించుకుంటారా అన్నది ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ అంటే ఆత్మీయత అని, కాంగ్రెస్ పార్టీ అంటే అహంకారం అని తెలిపారు. గ్రామల్లో తెలంగాణ అభివృద్ధిపై చర్చించాలని కోరారు. బోధన్ కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గతంలో సాగునీటి శాఖ మంత్రిగా పనిచేసినా కూడా ఒక్క చెరువును మరమ్మత్తు చేయలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ నిజాం సాగర్ కాలువల ఆధునీకరణకు కృషి చేశారని, ఎన్నో చెరువులను బాగు చేసుకున్నామని, చివరి ఆయకట్టుకు కూడా నీళ్లు పచ్చేలా పని చేసుకున్నామని తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కు బోధన్‌ను బహుమానంగా ఇద్దామని పిలుపునిచ్చారు

# కేసీఆర్ సారథ్యంలోనే తెలంగాణ సుభిక్షం

చేర్చుకున్నారు. జై జీవనన్న, జై కేసీఆర్ నినాదాలతో ఉమ్మెడ గ్రామం దద్దరిల్లిందిఈ సందర్భంగా ఆ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మెడ గ్రామ ప్రగతి నివేదికను ప్రజల ముందు ఉంచారు.

తనకు అభివృద్ధి, ప్రజాసంక్షేమం తప్ప మరో పనిలేదన్నారు.

బీఆర్ఎస్ అంటే బడుగులు, రైతుల సంక్షేమం. కాంగ్రెస్, బీజేపీలది అవినీతి, ఆరాచ కత్వం.ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటులేదు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఏనాడైనా మీ గ్రామానికొచ్చారా?.

ఒక్కసారైనా మిమ్మల్ని కలిసి ఎలా ఉన్నారని అడిగారా?.

అభివృద్ధి, సంక్షేమంతో కాంగ్రెస్, బీజేపీలకు ఏమైనా సంబంధం ఉందా.

నేను మీ బిడ్డను, మీ సేవకుడిని.

పదేళ్లుగా నియోజ కవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నా.

ఆర్మూర్ అభివృద్ధి రథం ముందుకు సాగాలంటే మళ్లీ నన్ను దీవించండి.

నందిపేట్ మండల ప్రగతి సారథి ఉమ్మెడ-పంచగూడ వంతెన. ఈ వంతెన నందిపేట్ మండలానికి కొత్త వైభవం తెచ్చింది. భూముల ధరలు పెరిగాయి. అంతకు ముందు రూ. 3 లక్షలు కూడా లేని ఒక ఎకరం భూమి ఈ వంతెన నిర్మాణం తరువాత రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పలుకుతోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం విస్తరిస్తోంది. రోడ్ల నిర్మాణం పనులు పూర్తయి కొత్తగా 20 కొత్త బస్సు సర్వీసులు రానున్నాయి. పెరిగిన జన సంచారాన్ని దృష్టిలో పెట్టుకుని నందిపేట్ లో బస్సు డిపో ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. అతి సమీపంలో ఉన్న చారిత్రక ఉమా మహేశ్వర ఆలయం ఈ వంతెన వల్ల గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లనుంది. నందిపేట్ మార్కెట్ కు జనం పోటెత్తుతున్నారు.

పుష్కర ఘాట్ నిర్మించాం.

నందిపేట్ మండల వాసులంతా నా ఆత్మీయ బంధువులు.

మళ్లీ గెలిచేలా నన్ను దీవించండి.

మళ్లీ మీ ఓటుతో అభివృద్ధి బాటలో నడుస్తా.

సబ్బండ వర్గాల ఆశీస్సులు నాకున్నంత కాలం బీఆర్ఎస్ గెలుపు నాపడం



ఎవరితరం కాదు.ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటులేదు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు చేటు కలుగుతుంది.

ఈ పదేళ్ళలో జరిగిన అభివృద్ధి గురించి కాంగ్రెస్, బీజేపీలకు తెలుసా?.

నేను మీ మంచి చెడులకొచ్చా. మీకే కష్టమొచ్చినా నేనున్నానంటూ మీకండగా నిలిచా.

పదేళ్లుగా నియోజ కవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న.

ఈ ప్రగతి రథం మరింత ముందుకు సాగాలంటే మళ్లీ నన్ను దీవించండి అని జీవన్ రెడ్డి అర్థించారు.

"ఆర్మూర్ గడ్డపై రౌడీయిజం సాగదు. కాంగ్రెస్ ఒక అవినీతి పార్టీ. బీజేపీ ఒక అవకాశవాద పార్టీ.

ఈ రెండు పార్టీల దరిద్రం మనకు అవసరం లేదు.

"కారు"జోరులో కాంగ్రెస్, బీజేపీ కొట్టుకుపోవడం ఖాయం.

బీఆర్ఎస్ ఎన్నికల మెనిఫెస్టో పేద ప్రజల కు వరం. మన మేనిఫెస్టోను ప్రతి గడప గడపకు తీసుకు వెళ్ళాలి.

రైతు బంధు నిధులు ఎకరాకు 10 వేల నుంచి మళ్లీ మనం అధికారంలోకి రాగానే 16 వేలు,

పింఛన్లు 5 వేలకు పెంచడం, రూ.400 లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3 వేల నెలసరి భృతి, రేషన్ కార్డులు ఉన్న వాళ్లకు 6 కిలోల సన్నబియ్యం సరఫరా వంటి అంశాలతో ఉన్న మన ఎన్నికల మేనిఫెస్టోపై ప్రతీ ఇంట్లో చర్చ జరగాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధికి నేను చేసిన శ్రమను గుర్తించండి.

3వేల కోట్ల రూపాయలతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.

నియోజకవర్గంలో 62 వేల మందికి రూ.2016, రూ.4016 చొప్పున ఆసరా పెన్షన్లు,

62 వేల మందికి రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందుతోంది.

ఆర్మూర్ లో వివిధ కులాలకు 17 ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేస్తున్నాం.

సిద్ధులగుట్ట కు రూ. 20కోట్లతో ఘాటు రోడ్డు,

రూ. 120 కోట్లతో పంచగూడ వంతెన నిర్మాణం, నియోజకవర్గమంతా రూ. 500 కోట్లతో రోడ్లు, 11 బైపాస్ రోడ్లు, ఆర్మూర్ కు వంద పడకల ఆసుపత్రి, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్, కొత్తగా డొంకేశ్వర్, ఆలూరు మండలాల ఏర్పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న 25వేల మందికి పైగా సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు, మరో అయిదు వేల మందికి

ఎల్ వోసీ చెక్కులు ఇప్పించడం, 450 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొత్తం నియోజకవర్గంలోని 81 గ్రామాలకు, 36 వార్డులకు ఇంటింటికీ మిషన్ భగీరథ మంచి నీళ్లు సరఫరా, రూ. 120కోట్లతో పత్తేపూర్-చేపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వంటివి బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలని ఆయన పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ద్వారా ఒక లక్షా 116 రూపాయల చొప్పున ఇస్తూ 15వేల నుంచి 20వేల మంది పేదింటి ఆడ పిల్లల పెండ్లిండ్లు జరిపించాం. ఇంత అభివృద్ధి గతంలో ఎప్పుడైనా చూసారా?. ఈ అభివృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ ను గెలిపించి మళ్ళీ మీ బిడ్డను ఆదరించండి అని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రీయ బాల స్వర్ణ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు



రాజంపేట నవంబర్ 15 సూర్య న్యూస్ రాజంపేట మండలంలో గల శ్రీ శారద మందిర్ పాఠశాలనందు రాష్ట్రీయ బాల స్వర్ణ కార్యక్రమం ద్వారా టీం ఎం హెచ్ టీ వారు స్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్లు ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ట్రీట్ మెంట్ ఇచ్చారు. మిగతా వారికి అందరికీ హెల్త్ న్యూట్రిషన్ కి పరిశుభ్రత గురించి వివరించారు. అందరికి సిజినల్ డిసిస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిష్ గౌడ్ .డాక్టర్ దివ్య భారతి. మెడికల్ ఆఫీసర్లు నీరజ, పార్మసిస్ట్ స్వప్న.
పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండరీనాథ్. ఉపాధ్యాయులు రజని, సోని ప్రియా, సుస్మిత, నవ్య, సప్న,కళ్యాణి, అఖిల పాల్గొన్నారు.

## ఐ.ఎం.ఎల్ గోడౌన్ ను పరిశీలించిన అబ్జర్వర్



నిజామాబాద్, నవంబర్ 15(సూర్య న్యూస్) : మాక్లూర్ మండలం మాదాపూర్ లో గల ఐ.ఎం.ఎల్ (మద్యం నిల్వల) గోడౌన్ ను ఆర్మూర్, బాల్కొండ అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు శక్తి బుధవారం పరిశీలించారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు బాల్కొండ, ఆర్మూర్ సెగ్మెంట్లకు ఎంత పరిమాణంలో మద్యం నిల్వలు అమ్మకం జరిగాయి... ఏ ప్రాంతాలలో ఎక్కువ దిగుమతి చేసుకున్నారు... ఎన్నికల ప్రకటన వెలువడడానికి ముందు మద్యం అమ్మకాలు ఏ స్థాయిలో ఉన్నాయి తదితర వివరాలను ఎక్సయిజ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్యం నిల్వల కేటాయింపులు, అమ్మకాల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. పోలింగ్ కు సమయం సమీపించిన దరిమిలా ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు మద్యం పంపిణీ జరిగే అవకాశాలు ఉన్నందున గట్టి నిఘా కొనసాగించాలని అబ్జర్వర్ శక్తి సూచించారు. ముఖ్యంగా సాధారణ సమయాలకంటే ప్రస్తుతం పెద్ద మొత్తంలో మద్యం దిగుమతులు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని నిఘా బృందాలతో పాటు సంబంధిత అధికారులకు హితవు పలికారు. అబ్జర్వర్ వెంట జిల్లా ఎన్నికల వ్యయ కమిటీ నోడల్ అధికారి పాపయ్య, ఎక్సయిజ్ డిప్యూటి కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

## స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు చురుకుగా పనిచేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

కామారెడ్డి, నవంబర్ 15, సూర్య :స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు చురుకుగా పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం నిజాంసాగర్ రోడ్ లోని చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వేలెన్స్ బృందం నిర్వహిస్తున్న విధులను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఎన్నికల వేడి పుంజుకుంటున్న సందర్భంగా పెద్ద మొత్తంలో అక్రమంగా నగదు, మద్యం లేదా అనుమానాస్పదంగా వస్తువులు తరలిస్తుంటే తనిఖీ చేసి స్వాధీనం చేసుకోవాలని, వీటంతటిని విడియోగ్రఫీ చేసి డాక్యుమెంట్లను సాక్ష్యాలుగా భద్రపరచాలన్నారు. కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు పర్యవేక్షిస్తుంటామని, ఏ ఒక్క వాహనాన్ని వదలక ప్రతిదీ తనిఖీ చేస్తూ మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారాన్ని సంబంధీత నోడల్ అధికారులకు తెలపాలన్నారు.

# డబల్ బెడ్ రూమ్ సరే...... ఇళ్ల పట్టాలు ఎక్కడ



## .. బాన్సువాడ బిజెపి అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 15(సూర్య మేజర్న్యూస్): బాన్సువాడ నియోజకవర్గంలో భారాస అభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా 11వేల డబుల్ బెడ్ రూమ్ఇండ్లను ఇచ్చామని గొప్పలు చెబుతున్నప్పటికి ఇండ్ల లబ్ధిదారులకు మాత్రం పట్టాలు అందించడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని బాన్సువాడ భారతీయ జనతాపార్టీ అభ్యర్థి యెండల లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. పట్టాలు అందిస్తే బారాస పార్టీ బండారం బయటపడుతుందని ఆయన ద్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదని, డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరిట ఇసుక అమ్ముకున్నారని, ఇల్లు నిర్మించుకున్న వారికి 4.20 లక్షలు, మరికొందరికి 4లక్షలు ఇచ్చి నిరుపేదల డబ్బులు కూడా దోచుకున్నారన్నారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ మండలంలోని గోపాల్ తండా, కోనాపూర్, సంగోజిపేట్, హన్మజీపేట్ గ్రామాల్లో యెండల లక్ష్మీనారాయణ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అంటూ రైతులను నట్టేట ముంచుతున్నారని, రైతులకు ఉచిత ఎరువులు అందిస్తామని చెప్పి ఇప్పటికీ ఆ హామీని నెరవేర్చక లేకపోయారని, రైతుకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి వాయిదాల పద్ధతిలో రుణమాఫీతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. పేపర్ లీకేజ్‌తో నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంచేశారని, నిరుద్యోగ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కరోనాతో దేశ ప్రజలు అల్లాడుతున్నారని మూడు సంవత్సరాలుగా ప్రతి ఒక్కరికి 10 కిలోల రేషన్ బియ్యాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ అందించి కరోనా వ్యాక్సిన్ ను ఉచితంగా అందించారన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక జీతం తీసుకుంటూ ముగ్గురు పనిచేస్తున్నమని నియోజకవర్గ ప్రజలకు బురిడీ కొట్టే మాటలు చెబుతున్నారని నియోజకవర్గ ప్రజలు పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పే మాటలు నమ్ముతలేరన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు కేవలం పార్టీ కార్యకర్తలకు వారి అనుచరులకే కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు గుర్తించి భాజపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఓట్లతో ఆశీర్వదించాలని ఆయన అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్ , అర్సపల్లి సాయిరెడ్డి, కోణాల గంగారెడ్డి, దత్తపురం సాయిబాబా, శంకర్ గౌడ్, ముత్యాల సాయిబాబా, రాజాసింగ్, సాయిరెడ్డి, కొండను గంగారం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్కొండ గ్రామాల నుండి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో భారీ ఎత్తున మహిళలు,యువకులు స్వచ్ఛందంగా చేరిక




సూర్య న్యూస్ బాల్కొండ నవంబర్ 15:-బాల్కొండ నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి మహిళలు యువకులు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో చరికలు,పిప్రి గ్రామానికి చెందిన యువకులు,వేంపల్లి గ్రామానికి చెందిన బీజేపి నాయకులు సురేష్ రాజ కుమార్ తదతరులు ఉన్నారు.సుంకేట్ గ్రామానికి చెందిన పటేల్స్ యూత్ సభ్యులు రాజు, జమున, కవిత, మంజుల,లక్ష్మీ మరో 20 మంది,కమ్మర్ పల్లి మండలం నాగాపూర్ గ్రామానికి చెందినవారు మహేష్, హరీష్, మల్లేష్, మారుతి, హరీష్ తదితరులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో పలు పార్టీలకు చెందిన యువకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## బిఆర్ఎస్ తరపున ఇంటింటికి ప్రచారం

కామారెడ్డి, నవంబర్ 15, సూర్య :కామారెడ్డి నియోజకవర్గంలోని దేవునిపల్లిలోని 12వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల స్వామి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, ప్రతీ లబ్ది దారునికి పథకాలు అందేలా ప్రతీ ఇంటికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని ఈ ఎన్నికల్లో కేసీఆర్ గెలుపుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని బిఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ మెంబర్స్ పెద్దోల శశిధర్ రావు, పార్టీ సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి....

రాజంపేట నవంబర్ 15 సూర్య న్యూస్ కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిసిసి కామారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రాజంపేట మండల పొందుర్తి గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి నుండి పోటీ చేయడం పట్ల అభినందించారు అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డిలో పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ ను చిత్తుగా ఓడించాలని సూచించారు. ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని చెప్పారు ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియచేయవలసిన బాధ్యత కార్యకర్తలపై ఎంతైనా ఉందని చెప్పారు.



కార్యక్రమంలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకం కృష్ణారావు నాయకులు ఉన్నారు.

# నిజామాబాద్ లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వదా సభ ఫుల్ సక్సెస్.







**-జిజి కాలేజి గ్రౌండ్ కి వేలాది గా తరలి వచ్చిన ప్రజలు.**

**-రోడ్లన్నీ జన సందోహం ప్రాంగణమంత గులాబీ మయం.**

**-సభ సక్సెస్ అవడంతో ఎమ్మెల్యే గణేష్ బిగాల కి కితాబునిచ్చిన సీఎం కేసీఆర్.**

**గణేష్ బిగాల గుణ వంతుడు - ధనవంతుడు..**

**స్వార్థం లేకుండా రాజకీయాల్లోకి వచ్చారు.**

**గణేష్ బిగాల గెలిస్తే నిస్వార్థంగా మంచి జరుగుతుంది.**

**సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వదా సభ స్పీచ్..**

నిజామాబాద్, నవంబర్ 14 (సూర్య న్యూస్)లి2014 తరువాత కొత్తగా వచ్చిన బీడీ కార్మికులకు పింఛన్ ఇవ్వాలని గణేష్ బిగాల కోరారు, తప్పకుండా ఎన్నికలు అయ్యాక ఇస్తాము.ఎన్నికలు వస్తాయి పోతాయి, చాలా సార్లు ఓట్లు వేశారు, చాలా మందిని గెలిపించారు.నిజామాబాద్ లో బి.ఆర్.ఎస్ నుండి గణేష్ బిగాల పోటీచేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపి పార్టీ నుండి పోటీ చేస్తున్నారు.ప్రజలు అభ్యర్థుల గుణ గణాలు చూడాలి, ప్రజల్లో వారికున్న గౌరవం మరియు అభివృద్ధి మీద ఉన్న శ్రద్ధ తప్పకుండా చూడాలి.ముఖ్యంగా అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్ర,నడవడిక,పద్ధతి ఆ పార్టీలు అధికారం ఇచ్చినప్పుడు ఏం చేసాయి అని ఆలోచించాలి.సమైక్య రాష్ట్రంలో నిజామాబాద్ నగరం లో ఆనాడు స్మశాన వాటికలు ఎలా ఉన్నాయో మనకు తెలుసు ఇప్పుడు వైకుంఠ దామలు ఎలా ఉన్నాయి మీరు ఒకసారి ఆలోచించాలి.నిజామాబాద్ నగరం లో ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద నీళ్లు ఆగి ప్రజలు గోస పడుతుండే. గణేష్ బిగాల గారు నాతోని కొట్లాడి 20 కోట్లతో బ్రిడ్జి కట్టిండు.ఇంతకు ముందు కలెక్టర్ ఆఫీస్ ఏ విదంగా ఉంది ఇపుడు ఏ విదంగా ఉంది.ఇపుడు ఏ విధంగా ఉంది మీరు గమనించాలి., మహేష్ బిగాల , గణేష్ బిగాల మన నిజామాబాద్ కి ఐటి హాబ్ తెచ్చారు.మొన్న నిజామాబాద్ నగరానికి వచ్చినపుడు పలు అభివృద్ధి పనుల కోసం 100 కోట్లు మంజూరు చేసాను.56 కోట్ల రూ.లతో నిజామాబాద్ శాన్ కి తగ్గట్టు ఇందురు కళ భారతి నిర్మిస్తున్నాము.గతంలో పట్టించుకున్న పాపాన పోలేదు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు కట్టలన్న ఆలోచన కూడా చేయలేదు.ఎక్కడెక్కడ మంచి ఎమ్మెల్యే లు ఉన్నారు అక్కడ ప్రభుత్వ కార్యక్రమాలు బాగా అమలు చేస్తున్నారు.బి.ఆర్.ఎస్ పార్టీ పుట్టింది తెలంగాణ సాధన కోసం,హక్కుల కోసం తెలంగాణ ప్రజల మంచి కోసం.కాంగ్రెస్ పార్టీ 50 సంవత్సరాలు రాష్ట్రాన్ని దేశాన్ని పాలించింది.బిజెపి చరిత్ర కూడా ప్రజలకు ఎం చేశారో మీకు తెలుసు.పార్టీల చరిత్ర చూసి మీరు ఓటేస్తే తప్పకుండా మనకు మంచి జరుగుతుంది.కలిసున్న తెలంగాణ ను విడగొట్టిన కాంగ్రెస్ పార్టీ.1956 లో చిన్న తప్పిదం వల్ల మనం 50 ఏండ్లు గోస పడ్డాము.18వ దశాబ్ధం లో కట్టిన నిజామాబాద్ సాగర్ ని ఎ గతి చేసింది కాంగ్రెస్ పార్టీ మీ అందరికి తెలుసు.బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ని నిజాం సాగర్ కి లింక్ చేయడం తో 365 రోజులు నిజాం సాగర్ లో నీళు ఉంటున్నాయి .నిజాం సాగర్,సింగూర్ కింద రైతుల పంటలు పండటం తో రైతుల జేబులు, నిజామాబాద్ సెట్ల జేబులు గలా గల లాడుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ 3 గం. ల కరెంట్ ఇస్తాము,రైతాంగాన్ని బంధు చేస్తాము. రైతు బంధు ని బంధు చేస్తాము అంటూ పాత కాలాన్ని తీసుకరావలని చూస్తున్నారు. మనం జిల్లాకి ఒక ఐటి కేంద్రం పెట్టి ఉద్యోగాలు ఇస్తున్నాము. 24 గం.ల నాణ్యమైన కరెంటు ఇస్తున్నాము కాబట్టే ఐటి కంపెనీలు మన దగ్గరికి వస్తున్నాయి.భారత దేశంలో బీడీ కార్మికులు 16 రాష్ట్రలో ఉన్నారు.కానీ ఒక్క రాష్ట్రం కూడా వారికి సహాయం చేస్తాలేదు.కాంగ్రెస్ పార్టీ చేయలేదు , బిజెపి అయితే అసలే చేయలేదు. బీడీ కార్మికుల కష్టాలు,బాధలు వారి జబ్బులు నాకు తెలుసు అందుకే వారికి మద్దతు ఇస్తున్నాము.మంత్రి ప్రశాంత్ రెడ్డి ,ఎమ్మెల్సీ కవిత ,ఎమ్మెల్యే గణేష్ బిగాల 2014 ముందు ఉన్న వారికి పింఛన్ వస్తుందని కొత్త వారికి కూడా పింఛన్ ఇవ్వాలని కోరారు.తప్పకుండా బి.ఆర్.ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చాక కొత్త వారికి కూడా పింఛన్లు ఇస్తాము.ఆసరా పింఛన్లను 5000 కి పెంచుతాము.పేదల సంక్షేమం లో బి.ఆర్.ఎస్ పార్టీ ముందుంది.పేదింటి అడా బిడ్డల పెళ్లి కోసం కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకాలను తెచ్చాము.తెలంగాణ కల్చర్ గంగ జమున తెహజీబ్.మన రాష్ట్రం లో హిందూ ముస్లింలు కలిసి ఉంటూ ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. 10 సంవత్సరాలలో ఎటువంటి గొడవలు లేకుండా ఉన్నారు.

గణేష్ బిగాల గెలిస్తే చాలా లాభం జరుగుతుంది. గణేష్ బిగాల పేదవాడు కాదు. వ్యాపారాలు వదిలి రాజకీయాల్లోకి వచ్చారు. మీరందరు గణేష్ బిగాల ని గెలిపించండి నేను స్వయంగా వచ్చి ఇందురు కళ భారతిని ప్రారంభిస్థానని మాటిస్తున్నాను.ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఎంపీ.సురేష్ రెడ్డి ,ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత ,%చీ=×% గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల ,ఎమ్మెల్సీమధుసూదన చారి ,రాం కిషన్ రావు ,మేయర్ నీతు కిరణ్ దర్పల్లి రాజేశ్వర్ ,విజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పెదల కష్టల ను తీరుస్తా అవుకాశం ఇవ్వండి



**బీజేపీ అభ్యర్థి**

**దన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్, నవంబర్ 15 (సూర్యా న్యూస్) ఈ రోజు 39 వ డివిజన్ లోని అంబేద్కర్ కాలోని నిర్మల హృదయ స్కూల్ వెనుక భాగం నుంచి బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కష్టాలు తీరుస్తా 24 గంటలు అందుబాటులో ఉండి మీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్యలో ఉంటానని పేరుకోన్నారు నా ట్రస్ట్ ద్వారా ఇప్పటిదాకా అనేక డివిజన్ లో సేవ కార్యక్రమాలు నిర్వహించనని అన్నారు కేంద్రం లో మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అట్టాడగు ప్రజల కు అండగా నిలిచింది అన్నారు %దీ=బా% ప్రభుత్వం పేదల సమస్యల కోసం ఒక్క పథకం తీసుకోని రాలేదన్నారు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని పేదల కోసం మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది అన్నారు కొత్త రేషన్ కార్డు, కొత్త పెన్షన్ ల లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు అన్నారు ఈ ప్రభుత్వన్ని ఈ సారి ఇంటి కి పంపించాలని అన్నారు కేంద్రం లో మరియు రాష్ట్రం లో బీజేపీ ప్రభుత్వం ఉంటే ప్రజా సమస్యలు విని వెంటనే వారి సమస్యలను తీరుస్తాను అని అన్నారు ఒక్కసారి బీజేపీ కి మద్దతు ఇచ్చి కమలం పువ్వు కు ఓటేసి నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోత్నాకర్ లక్ష్మి నారాయణ,కొండా ఆశన్న,సంగమేష్, శైలేజా, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,గాలమణి, పంచారెడ్డి ప్రవళిక శ్రీధర్,డివిజన్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతున్నాయి

## .. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే

## కారుగుర్తుకు ఓటు వేయండి

## .. పొతంగల్ మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి





బాన్సువాడ టౌన్, నవంబర్ 15(సూర్య మేజర్‌న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నియోజకవర్గంలో ఇంటింటికి అందుతున్నాయని, బాన్సువాడ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ కార్టీ గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం పోతంగల్ మండలంలోని భర్తీపూర్‌తాండా, కల్లూరు, కొడిచర్ల, పోతంగల్, హంగర్గా, జల్లపల్లి ఫారం, జల్లపల్లి గ్రామం, జల్లపల్లి అబాదిలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన లేని అభివృద్ధి చేశానని, అబివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తఊ ఆయన ఓట్లు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కేశపూర్ మోటాడి రెడ్డి సంఘము ఆధ్వర్యంలో నూడా చైర్మన్ కు సన్మానం.



ఇందూర్ ,నవంబర్ 15 (సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ మండలం కేశపూర్ గ్రామ మోటాడి రెడ్డి సంగం ఆధ్వర్యంలో నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి ని ఘనముగా సన్మానించారు. రెడ్డి సామజిక వర్గానికి చేందిన సంజీవరెడ్డి ని నూడా చైర్మన్ గా నియమించి నాటు వంటి రాష్ట్ర ముఖ్యమంత్రి కి, మరియు రాష్ట్ర మంత్రివర్యులు కే టీ అర్ గారికి ఎం ఎల్ సి కవిత గారికి రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ కు గ్రామ రెడ్డి సంఘము తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి నూడా చైర్మన్ మాట్లాడుతూ కేశపూర్ గ్రామం తో నాకు ఎంతో అనుబంధం వున్నాదాని ఈ గ్రామాన్ని కూడా తన స్వంత గ్రామం గా అభివృద్ధి కి తన సహాయ, సహకారాలు వుంటాయని అన్నారు. ఈ ఎన్నికలో బాజిరెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించిలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమం లో బోర్గం సొసైటీ చైర్మన్ చంద్ర శెకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఈగ నర్సారెడ్డి, హన్మాండ్లు , చిటికెలా శ్రీధర్ రెడ్డి,ఎం. భూమారెడ్డి, టీ. రాజారెడ్డి, టీ. గంగారెడ్డి, టీ అంజిరెడ్డి, రాజు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# 15 రోజులు కష్టపడితే వచ్చే 5 యేండ్లు బాగుంటాయి






## .. యువ ఆత్మీయ సమ్మేళనంలో డీసీసీబీ చ్కెర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి

బాన్సువాడ టౌన్, నవంబర్ 15(సూర్య మేజర్‌న్యూస్): ఈ 15 రోజులు కష్టపడితే వచ్చే 5 సంవత్సరాలు బాగుంటుందని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చ్కెర్మెన్ పోచారం భాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం బాన్సువాడ నియోజకవర్గంలోని సోమేశ్వర్ గ్రామ శివారులో నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ గ్రామీణ పరిధిలోని యువతతో జరిగిన యువ సమ్మేళనం కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి మాట్లాడారు. పక్క నియోజకవర్గం నుండి రాబందులు వచ్చాయి, మనమందరం సమన్వయంతో ముందుకు సాగితే రాబందుల ఆటలు చెల్లవు. మన నాయకుడు 74 ఏళ్ల వయస్సులో యువకుడిలా బాన్సువాడ నియోజకవర్గంలో సేవలందిస్తున్నారన్నారు. శ్రీనివాస్‌రెడ్డికి కుటుంబం కంటే నియోజకవర్గ ప్రజలే ముఖ్యం, నేనున్నా అంటూ ముందుకు నడుస్తున్న ఏకైక నాయకుడు పోచారం అన్నారు. 1994 విజయంలో సాదించిన విధంగా ఈ సారి కూడా అదే విధంగా లక్ష మెజార్టీ తేవాలి. 15 రోజులు కష్టపడి మన నాయకుడికి తృప్తినిచ్చే విధంగా మెజార్టీ అందించాలి. నియోజకవర్గంలో గత పదేళ్ళలో 10 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి గూగుల్ లో కొడితే దేశంలో ఎవ్వరు చేయ్యని 11,000 డబుల్ బెడ్ రూమ్ లను కట్టిచ్చిన ఘనత పోచారందే. రూ. 200 కోట్లతో సిద్దాపూర్ రిజర్వాయర్, రూ. 150 కోట్లతో జాకోరా, చందూరు ఎత్తిపోతల పథకాలు నిర్మాణం జరుగుతుంది బాన్సువాడ సమీపంలో మంజీర నదిపై నిర్మించిన చెక్ డ్యాం తో చుట్టు పక్కల భూగర్భజలాలు బాగా పెరిగి వేల ఎకరాలు సాగవుతుంది అన్నారు. మంత్రి కేటీఆర్ సహకారంతో వందల కోట్లు తెచ్చి బాన్సువాడను పోచారం అభివృద్ధి చేశారన్నారు. గతంలో తెలంగాణ ఎలా ఉంది ఇప్పుడు బాన్సువాడ అభివృద్ధి ఎలా ఉందని ప్రశ్నించారు. 24 గంటల కరంట్ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ , దేశంలో ఏ రాష్ట్రం లో లేనివిధంగా రైతు బంధు పథకం మన దగ్గర ఇస్తున్నారు. చనిపోయిన రైతుకు రైతుబీమా ఇన్సూరెన్స్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రంలో పింఛను 2 వేలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. కళ్యాణలక్ష్మి ,షాధి ముబారక్ పథకం బి జె పి .కాంగ్రెస్ పార్టీ లు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదు.

పిసిసి రేవంత్ రెడ్డి ఒక పక్క బ్రోకర్ రేవంత్ రెడ్డి కాదు రేటెంత రెడ్డి హైదరాబాద్ చుట్టూ ఎందరో పేదల భూములు లాక్కొని వాళ్ళకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఆ దొంగకు తోడుగా ఇప్పుడు మన దగ్గరకు మరో.దొంగ వచ్చిండు ఆయనే ఏనుగు రవీందర్ రెడ్డి ఏనుగు లాగా వచ్చిండు మన బాన్సువాడ తడాఖా చూపించి పీనుగ లాగా వెనక్కి పంపించాలని పిలుపునిచ్చారు. బాన్సువాడ ఆసుపత్రి కి బేస్ట్ ఫీడిరగ్ ఆసుపత్రి గా పేరు వచ్చిందంటే ఆసుపత్రి లో సిబ్బంది పనితీరు,పొచారం కృషి అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ పోచారం రవీంధర్‌రెడ్డి, బీర్కూర్ మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్, యువనాయకులు భానుగౌడ్, మియాపుర్ శశికాంత్, ఎజాజ్, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వేముల సమక్షంలో బిఆర్ఎస్ లో భారీగా చేరికలు.

## టీపీసీసీ డెలిగేట్, మాజీ సొసైటీ చైర్మన్ క్యాతం గంగారెడ్డి,మాజీ నీటి సంఘం చైర్మన్ గడ్డం ముత్యం రెడ్డి,సీనియర్ నాయకులు ఎర్రోళ్ల చిన్నారెడ్డి,రిక్కల రవి చేరిక..

## గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల



వేల్పూర్,నవంబర్15(సూర్య న్యూస్)సీఎం కేసిఆర్ గారి జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు,యువకులు ఇతర పార్టీ కార్యకర్తలు రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో మంగళ వారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారిలో...

ముప్కాల్ మండలం రేంజర్ల గ్రామం నుండి టీపీసీసీ రాష్ట్ర డెలిగేట్, మాజీ సొసైటీ చైర్మన్ క్యాతం గంగారెడ్డి,మాజీ నీటి సంఘం చైర్మన్ గడ్డం ముత్యం రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రోళ్ల చిన్నారెడ్డి, రిక్కల రవి, మరియ కార్యకర్తలు %దీ=ూ% లో చేరిక..

వెంచిర్యాల్ గ్రామం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ %చీూఖ×% ప్రెసిడెంట్ పాశపు నర్సారెడ్డి సామ శ్రీనివాస్ వార్డు మెంబర్,గడ్డం రాజేశ్వర్ మరియు కార్యకర్తలు చేరిక..

మెండోరా మండలం సొన్ పెట్ గ్రామానికి చెందిన క్రేజీ బాయ్స్,ఫ్రీడమ్ మరియు యూనీటి యూత్ యువజన సంఘాల సభ్యులు,మరియు ఆదివాసీ నాయకపోడు సంఘ సభ్యులు %దీ=ూ% పార్టీలో చేరిక..

వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన రాజారపు మురళి మరియు కార్యకర్తలు కాంగ్రెస్ నుండి %దీ=ూ% పార్టీలో చేరిక

మోర్తాడ్ మండలం గాండ్లపెట్ గ్రామానికి చెందిన నూతనంగా ఓటు హక్కు పొందిన యువకులు మంత్రి ప్రశాంత్ రెడ్డి కి మద్దతు తెలుపుతూ పార్టీలో చేరిక

ముప్కల్ మండలం వెంపల్లి గ్రామానికి చెందిన వొళ్ళేం గుల మల్లేష్ కార్యకర్తలు కాంగ్రెస్ నుండి తిరిగి సొంత గూటికి చేరిక

విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు పార్టీలో చేరిక

మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

బాల్కొండ నియోజకవర్గ నలుమూలల అన్ని గ్రామాల నుండి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గారికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. పలు కుల సంఘాలు మరియు యువజన సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు. అందులో భాగంగా... వెంపల్లి గ్రామానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం మరియు మోర్తాడ్ మండలం షెట్పల్లి గ్రామానికి చెందిన యశోదా కృష్ణ గొర్రెల పెంపకం దారుల సంఘం ఏకగ్రీవ తీర్మానము చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ ముక్త కంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మంత్రి వేముల హర్షం వెలిబుచ్చారు. వారి అభిమానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి



కామారెడ్డి, నవంబర్ 15, సూర్య :ఒక్కసారి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇవ్వండని స్వతంత్ర అభ్యర్థి కామారెడ్డి వాసి అంగడి బాబా అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్ పి ఐ) పార్టీ తరఫున కామారెడ్డి వాసి మహమ్మద్ అరీఫ్ బాబాకు టికెట్ దక్కింది. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ పై నామినేషన్ వేసి అందరిని అబ్బుర పరిచారు. కామారెడ్డి పట్టణంలో బుధవారం 500 మంది యువకులతో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలో మైనార్టీ లీడర్ మాజీ మంత్రి షబ్బీర్ అలీ కి కామారెడ్డి నుండి అసెంబ్లీ టికెట్ దక్కకపోవడంతో నిరాశ చెందిన ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా అంగడి బాబా టిక్కెట్ తెచ్చుకొని పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కెసిఆర్ 9 సంవత్సరాల పాలనలో గ్యాస్ సిలిండర్ 1200 రూపాయల కు పెంచి, ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి నన్ను గెలిపిస్తే రూ. 400 కు సిలెండర్ ఇస్తా అని అంటున్నారని, తన ప్రభుత్వమే ఉన్నపుడు ఎందుకు తక్కువ రేటులో ప్రజలకు ఇవ్వలేదని, కేసీఆర్ ను నమ్మొద్దని అన్నారు. కామారెడ్డి స్థానిక ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మూడుసార్లు గెలిచి తను ఏమీ అభివృద్ధి చేయలేనని, కెసిఆర్ ను కామారెడ్డికి పిలిచి ఇక్కడ పోటీ చేయమనడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా కామారెడ్డి పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుండి వాహనాల అంగడి పెట్టి ప్రజలకు ఉపాధి కల్పించి వారికి పరోక్షంగా సేవ చేసానని, తాను ఇప్పటికే అమ్ముడుపోయే వ్యక్తిని కాదని అన్నారు. కావున ప్రజలు రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఈ ఒకసారి తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ద

### పోచారంను ఓడిరచడమే తమ లక్ష్యం

### .. కాంగ్రెస్ నేత కాసుల బాలరాజ్

బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 15(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ బారాస అభ్యర్థి పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఓడిరచడమే తమ లక్ష్యం అని కాంగ్రెస్ నేత కాసులబాలరాజు అన్నారు. బాన్సువాడ కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించి భంగపడ్డ బాలరాజ్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. బాన్సువాడ టికెట్‌ను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డికి ఖరారు చేయడంతో తీవ్ర మనస్థాపనకుగురై, ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. అధిష్టానము సంప్రదింపులు, బుజ్జగింపులతో ఆయన బుధవారం నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అనంతరం ఆయన సగృహంలో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీంధర్‌తో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో మనస్థాపానికి గురైన మాట వాస్తవమేనని, కాంగ్రెస్ వాదిగా అధిష్టానానికి కట్టుబడి నామినేషన్ ఉపసంహరించుకున్న అన్నారు. కాంగ్రెస్ వాదిగా పార్టీ ఖరారు చేసిన రవీందర్ రెడ్డికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాను అన్నారు. గత 15 సంవత్సరాలుగా బాన్సువాడలో స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అవినీతిని ఎండగడుతూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న అన్నారు. బాన్సువాడ డబుల్ బెడ్ రూమ్‌లో మొత్తం అవినీతే నని, ఐదు లక్షల రావలసిన లబ్ధిదారులకు, నాలుగు లక్షలు, నాలుగు లక్షల ఇరవై వేలు ఇచ్చి మిగతావి దోచుకున్నారన్నారు. మాంజీరా నదిని కూడా వదలలేదని, ఇసుక దోపిడికి పాల్పడ్డారని ఆరోపించారు . గ్రామపంచాయతీలకు ట్రాక్టర్లు పంపిణీలో కూడా అవినీతి జరిగిందన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్నానని చెబుతూ కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో పోచారంనీ ఓడిరచడంమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ పనిచేస్తామన్నారు. రాజకీయాలకు వచ్చిన నాటి నుంచి, ప్రజల్లోనే ఉన్నానని చచ్చే వరకు ప్రజల కోసం పని చేస్తానన్నారు. అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ అని, సముచితస్థానం కల్పిస్తామని పార్టీ అధిష్టానం హామీ ఇచ్చిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

# లింగంపేట్ రైతుల సాహసం మరువలేనిది



### పట్టాల కోసం జైలు కెళ్లారు

### ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావు.

గాంధారి (ఎల్లారెడ్డి సూర్య ): లింగంపేట్ రైతుల సాహసం మరువలేనిదని, భూముల పట్టాల కోసం జైలుకు వెళ్లారని ఎల్లారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం లింగంపేట్ మండలంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని మోతె, ఎల్లారం, ఎల్లమ్మతండా, ముస్తాపూర్, కొయ్యగుండు తాండా, సూరయిపల్లి, సూరయిపల్లి తాండా, కోమట్ పల్లి, పోతాయిపల్లి గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ప్రచార రథంపై నుండి ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. భూముల పట్టాలు కోసం లింగంపేట్ మండల రైతులు జైలు వెళ్లారని అన్నారు. అలాంటి దౌర్భాగ్య పరిస్థితిలో మన తెలంగాణ రైతులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ లో ధరణి పోర్టల్ లో చాలా లోపాలు ఉన్నాయని అన్నారు. రైతుల భూముల వివరాలు రికార్డుల్లో నమోదు కాకా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్వంత భూమి హక్కుల కోసం ఇంకా అన్నదాతలు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు.అదే విదంగా పోడు భూముల పట్టాలు లేక రైతులు విలవిల పడుతున్నారని, ధరణిలో లోపలతో నానా కష్టాలు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రాగానే తన నియోజకవర్గం ఎల్లారెడ్డి లో ప్రతి మండలంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పిర్యాదు అందిన 24 గంటలలో పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఐదు సంవత్సరాలలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 2043 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పినట్టు తెలంగాణలో వ్యవసాయ రంగం బాగుంది అని చెప్తున్నారని, అదే ఉంటే రైతు ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ఎల్లారెడ్డిలో ప్రధాన సమస్య ఐన పోడు భూములకు పరిష్కారం చూపిస్తానని అన్నారు. తెలంగాణ లోని 119 నియోజకవర్గలలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఏదైనా ఉంటే అది ఎల్లారెడ్డి అని ఏద్దేవా చేశారు. దీనికి ప్రధాన కారణం మన ఎమ్మెల్యే సురేందర్ అని ఆరోపించారు. సురేందర్ నిర్లక్ష్యం వల్ల మనం చాలా వెనుకబడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యలు లేక విద్యార్థుల ఇబ్బందులు, అష్టకష్టాలు పడుతున్నారని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో అదనపు గదులు నిర్మించి, ఉపాధ్యాయుల భర్తీకి కృషి చేస్తానని మాటిచ్చారు. పేదలకు పక్కా ఇల్లు నిర్మాణం తన మెదటి ప్రాధాన్యత అని అన్నారు. వైద్య సేవలు అందక నియోజకవర్గ ప్రజలు అల్లాడుతున్నారని అన్నారు. కరోనా లాంటి ఆపద సమయంలో ప్రాణాలకు తెగించి వందల ప్రాణాలు కాపాడానని అన్నారు. ప్రతి మండలంలో స్కిల్ డెవోలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తానని అన్నారు. పదేళ్ల పాటు నిర్లక్ష్యం చేసిన కాళేశ్వరం 22 వ ప్యాకేజి పూర్తి చేస్తానని అన్నారు. గ్రామ గ్రామాన రోడ్ల నిర్మాణం, డ్రైనేజిల నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక ఐన రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఎల్లారెడ్డి మీదుగా బోధన్ – బీదర్ నూతన రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మదన్ మోహన్ రావు పిలుపునిచ్చారు. ప్రచార రథనికి ప్రతి గ్రామంలో అడుగడుగునా ప్రజలు ఘన స్వాగతం పలికారు..

లింగంపేట మండలం మోతె, ఎల్లారం, ఎల్లమ్మతండా, ముస్తపూర్, కొయ్యగుండు తండా, సూరయిపల్లి, సూరయిపల్లి తండా, కోమట్పల్లి, పోతాయిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి మదన్మోహన్ ఎన్నికల ప్రచారం

భూముల పట్టాల కోసం లింగంపేట రైతులు జైలుకెళ్లారు

భూములు రెవిన్యూ రికార్డుల్లో నమోదు కాలేదని ధరణిలో

లోపాలు ఉన్నాయని రైతాంగం నానా ఇబ్బందులు

భూమి హక్కుల కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న అన్నదాతలు

లింగంపేట మండలంలో పోడు భూముల పట్టాల్లేక రైతులు విలవిల

ధరణిలో లోపాలతో రైతులు నానా కష్టాలుఐదు సంవత్సరాలలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 2043 మంది రైతుల ఆత్మహత్యలు

వ్యవసాయ రంగం బాగుంటే పంటలు పండితే రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటారు

బోధన్ బిబి బీదర్ నూతన రైలు మార్గం కోసం కృషి చేస్తాను

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పోడు భూముల పట్టాల ప్రధాన సమస్య

18 నెలలు కరొనా ఆపద కాలంలో పత్తా లేకుండా పోయిన ఎమ్మెల్యే సురేందర్

119 నియోజకవర్గాల్లో అత్యంత వెనుకబడిన ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే సురేందర్ తీవ్ర నిర్లక్ష్యం

ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు అష్ట కష్టాలు

ప్రభుత్వ పాఠశాలలో గదులు నిర్మిస్తాను ఉపాధ్యాయుల భర్తీకి కృషి చేస్తాను

నీటి వసతి బాత్రూంల సమస్యలు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తాను

పేదలకు పక్కా ఇల్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం

నిర్వీర్యమైన విద్య వైద్య రంగాలు సేవలు

వైద్య సేవలు అందక ప్రజలు అల్లాడుతున్నారు

కరోనా ఆపద కాలంలో ప్రాణాలు తెగించి వందల ప్రాణాలు కాపాడాను

ఎల్లారెడ్డిలో 90 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు

వ్యవసాయ ఆహార ఆధారిత ప్రాసెసింగ్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసి రైతన్నను ఆదుకుంటాం

బుధవారం నాడు లింగంపేట మండలం లో మదన్ మోహన్ ఎన్నికల ప్రచారం

ప్రతి మండలంలో

స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎమ్మెల్యే హెల్ప్ లైన్ సెంటర్

పదేళ్లపాటు నిర్లక్ష్మ%శీ% చేసిన

కాలేశ్వరం 22వ ప్యాకేజీ పూర్తి చేయిస్తాను.

గ్రామ గ్రామాన రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణానికి కృషి చేస్తాను

లింగంపేట్ మండల ప్రధాన సమస్యలు

పొడు భూముల పట్టాల

సమస్యలు

ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిలమైపోయాయి

పక్కా ఇళ్ల నిర్మాణం కి కృషి చేస్తాను

ప్రతి గ్రామంలో

రోడ్లు డ్రైనేజీలు అధ్వానం

రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం



### మోపాల్ మండలంలో డాక్టర్ భూపతిరెడ్డి ప్రచారం..

నిజాంబాద్ టౌన్, నవంబర్ 15 (సూర్య న్యూస్)మోపాల్ మండల్ సిరిపూర్ గ్రామంలో శివాలయాన్నిదర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి అనంతరం ప్రచారం నిర్వహించారు

## కేషాపూర్ గ్రామ బీసీ సంఘాల మద్దతు

### బాజిరెడ్డి కె.



ఇందూరు నవంబర్ 15 (సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం రూరల్ మండలం కేషాపూర్ గ్రామానికి చెందిన బీసీ కులాలకు చేందిన పెద్దలు నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి ని గ్రామానికి ఆహ్వానించి తమ బీసీ సంఘాల మద్దతు రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు వడ్ల రాజేందర్ తెలిపారు. ఈ సందర్బంగా నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఎం ఎల్ ఏ నిధుల నుండి రోడ్ల మరమ్మాత్తులకు నిధులు మంజూరు చేసాడని ఎన్నికల తరువాత రోడ్ మారమ్మత్తులు పూర్తవుతాయని అన్నారు. బీసీ సోదరాలను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు ఎటువంటి పనికయినా ఎల్లా వేళల నేను అందుబాటులో ఉంటానని తన ద్వారా అన్ని రకాల సహాయ, సహకారాలు వుంటాయని, అలాగే తన నూడా ద్వారా కూడా గ్రామానికి కావాల్సిన అవసరాలను తీరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో బోర్గం సొసైటీ చైర్మన్ నల్ల చంద్ర శెకర్ రెడ్డి, ఈగ నర్సారెడ్డి, శ్రీనివాసరెడ్డి, హన్మాండ్లు,సాకాలి శివ కుమార్, గుండ్ల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

నిజాంసాగర్, నవంబర్ 15(సూర్య మేజర్‌న్యూస్): నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో గల 244 పోలింగ్ బూత్‌ను ఎన్నికల అబ్జర్వర్ చిఫాంగ్ ఆర్థర్ వర్చ్యూయియో బుధవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన పోలింగ్ బూత్‌ను పరిశీలించి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని, ప్రజలతో పాటు దివ్యాంగులకు, వృద్దులకు సౌకర్యవంతంగా ఉండేలా ర్యాంపు, ట్రైసైకిల్ ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ బిక్షపతి, ఎంపీడీఓ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ అంజయ్య, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### విధ్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

నిజాంసాగర్, నవంబర్ 15(సూర్య మేజర్‌న్యూస్): నిజాంసాగర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లఓ 6 నుండి 9వ తరగతి చదువుతున్న విధ్యార్థులకు ప్రభుత్వం తరపుణ పంపిణీ చేయబడిన రెండవ భాగం పాఠ్యపుస్తకాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రామ్‌చెందర్, ఉపాధ్యాయులు వెంకటేశం, రాములు, వెంకట్, రక్షణకాంత్, విజయ్‌కుమార్, సంఘమిత్ర ఉపాధ్యాయిని, సీఆర్‌పీలు నర్సింలు ఉన్నారు.

### టాప్ గేర్ లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

.నిజామాబాద్ ,నవంబర్ 15 (సూర్య న్యూస్) నిజామాబాద్ నియోజకవర్గంలో ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల %×ణజమీా% చైర్మన్ గౌ.శ్రీ సంబారి మోహన్ గారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది.సాంబార్ మోహన్ గారు మాట్లాడుతూ మన తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రతి గ్రామంలో హనుమంతుని ఆలయం ఉన్నదని ఎంత నిజమో ప్రతి గ్రామంలో గడపగడపకి ప్రతి ఇంట్లో కేసీఆర్ సంక్షేమ పథకం ఉందని తెలియజేశారు.పనికిమాలిన ప్రతిపక్షాలు బిజెపి కాంగ్రెస్ మాటలు నమ్మువద్దు అని అన్నారు.కెసిఆర్ గారి నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని కారు గుర్తుకే ఓటు వేయలని మన తెలంగాణని మల్లీ సాధించుకున్నందాము అని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది.
అలాగే పోరాట యోధుడు
అలుపెరుగని వీరుడుఅభివృద్ధి, సంక్షేమ సారధి మన గోవన్న గారినే గెలిపిద్దాంమన గోవన్నాని కూడా మరోసారి బ్రహ్మాండమె మెజారిటీతో గెలిపించాలని సంబారి మోహన్ గారు అన్నారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీమతి నోముల విజయలక్ష్మా రెడ్డి గారు, ఇందల్వాయి మండల మహిళా అధ్యక్షురాలు పులి వసంతసాగర్ గారు, సంబారి ప్రమీల మోహన్ గారు, గీత గారు, బుచ్చమ్మ గారు, మహిళలు మరియు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ లక్ష్యంగా ముందుకు..



### ఉమ్మేడలో జీవన్ రెడ్డికి నీరాజనాలు

ఆర్మూర్ నవంబర్15 (సూర్య న్యూస్) సీఎం కేసీఆర్ సారధ్యంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందనీ కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మళ్లీ దుర్భిక్షం తాండవిస్తుంది అని
బీఆర్ ఎస్ అభ్యర్ధి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. నందిపేట్ మండలంలోని ఉమ్మేడ గ్రామంలో బుధవారం పెద్ద ఎత్తున 'ప్రజా ఆశీర్వాద యాత్ర' నిర్వహించిన జీవన్ రెడ్డి ఇంటింటికి వెల్లి మళ్లీ బీఆర్ఎస్ కే పట్టం కట్టాలని, తనను మరోమారు గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఆయనకు ఉమ్మేడ గ్రామ ప్రజలు నీరాజనాలు పట్టారు. డప్పు,వాయిద్యాలు,మేళ తాళ్లాలతో ప్రజలు మంగళ హారతులు పట్టారు. మహిళలు బోనాలతో, యువకులు బైక్ ర్యాలీలతో కేరింతలు కొడుతూ తమ అభిమాన నేతను అక్కున చేర్చుకున్నారు. జై జీవనన్న, జై కేసీఆర్ నినాదాలతో ఉమ్మేడ గ్రామం దద్దరిల్లింది
ఈ సందర్భంగా ఆ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఉమ్మేడ గ్రామ ప్రగతి నివేదికను ప్రజల ముందు ఉంచారు.
తనకు అభివృద్ధి, ప్రజాసంక్షేమం తప్ప మరో పనిలేదన్నారు.
బీఆర్ఎస్ అంటే బడుగులు, రైతుల సంక్షేమం. కాంగ్రెస్, బీజేపీలది అవినీతి, ఆరాచ కత్వం.
ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటులేదన్నారు.
అభివృద్ధి, సంక్షేమంతో కాంగ్రెస్, బీజేపీలకు ఏమైనా సంబంధం ఉందా అంటూ ప్రశ్నించారు.
నేను మీ బిడ్డను, మీ సేవకుడిని.
పదేళ్లుగా నియోజ కవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తున్నా.
ఆర్మూర్ అభివృద్ధి రథం ముందుకు సాగాలంటే మళ్లీ నన్ను దీవించండి.
నందిపేట్ మండల ప్రగతి సారధి ఉమ్మేడ–పంచగూడ వంతెన. ఈ వంతెన నందిపేట్ మండలానికి కొత్త వైభవం తెచ్చింది. భూముల ధరలు పెరిగాయి. అంతకు ముందు రూ. 3 లక్షలు కూడా లేని ఒక ఎకరం భూమి ఈ వంతెన నిర్మాణం తరువాత రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పలుకుతోందన్నారు. రోడ్ల నిర్మాణం పనులు పూర్తయి కొత్తగా 20 కొత్త బస్సు సర్వీసులు రానున్నాయి అని అన్నారు.పెరిగిన జన సంచారాన్ని దృష్టిలో పెట్టుకుని నందిపేట్ లో బస్సు డిపో ఏర్పాటు చేసే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. అతి సమీపంలో ఉన్న చారిత్రక ఉమా మహేశ్వర ఆలయం ఈ వంతెన వల్ల గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లనుంది. నందిపేట్ మార్కెట్ కు జనం మండల వాసులంతా నా ఆత్మీయ బంధువులు. మళ్లీ గెలిచేలా నన్ను దీవించండి అని కోరారు.
సబ్బండ వర్గాల ఆశీస్సులు నాకున్నంత కాలం బీఆర్ఎస్ గెలుపు నాపడం ఎవరితరం కాదన్నారు. ఆర్మూర్ గడ్డపై కాంగ్రెస్, బీజేపీలకు చోటులేదనీ ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు చేటు కలుగుతుందనీ ఆరోపించారు.
పదేళ్లుగా నియోజ కవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్ననని, ప్రగతి రథం మరింత ముందుకు సాగాలంటే మళ్లీ నన్ను దీవించండి అని జీవన్ రెడ్డి అర్థించారు.బీఆర్ఎస్ ఎన్నికల మెనిఫెస్టో పేద ప్రజలకు వరం. మన మేనిఫెస్టోను ప్రతి గడప గడపకు తీసుకు వెళ్ళాలి.
రైతు బంధు నిధులు ఎకరాకు 10 వేల నుంచి మళ్లీ మనం అధికారంలోకి రాగానే 16 వేలు,
పింఛన్లు 5 వేలకు పెంచడం, రూ.400 లకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, సౌభాగ్య లక్ష్మి ద్వారా మహిళలకు 3 వేల నెలసరి భృతి, రేషన్ కార్డులు ఉన్న వాళ్లకు 6 కిలోల సన్నబియ్యం సరఫరా వంటి అంశాలతో ఉన్న మన ఎన్నికల మేనిఫెస్టోపై ప్రతీ ఇంట్లో చర్చ జరగాలి అని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.
3వేల కోట్ల రూపాయలతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా.
నియోజకవర్గంలో 62 వేల మందికి రూ.2016, రూ.4016 చొప్పున ఆసరా పెన్షన్లు,
62 వేల మందికి రైతుబంధు ద్వారా పెట్టుబడి సాయం అందుతోందన్నారు.ఆర్మూర్ లో వివిధ కులాలకు 17 ఫంక్షన్ హాళ్ల నిర్మాణం చేస్తున్నాం.
సిద్ధులగుట్ట కు రూ. 20కోట్లతో ఘాటు రోడ్డు, రూ. 120 కోట్లతో పంచగూడ వంతెన నిర్మాణం, నియోజకవర్గమంతా రూ. 500 కోట్లతో రోడ్లు, 11 బైపాస్ రోడ్లు, ఆర్మూర్ కు వంద పడకల ఆసుపత్రి, ఆర్మూర్ రెవెన్యూ డివిజన్, కొత్తగా డొంకేశ్వర్, ఆలూరు మండలాల ఏర్పాటు, అనారోగ్యంతో బాధపడుతున్న 25వేల మందికి పైగా సీఎం ఆర్ ఎఫ్ నిధులు మంజూరు, మరో అయిదు వేల మందికి ఎల్ వోసీ చెక్కులు ఇప్పించడం జరిగిందన్నారు. 450 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మొత్తం నియోజకవర్గంలోని 81 గ్రామాలకు, 36 వార్డులకు ఇంటింటికీ మిషన్ భగీరథ మంచి నీళ్లు సరఫరా, రూ120కోట్లతో పత్తేపూర్–చేపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వంటివి బీఆర్ఎస్ ప్రభుత్వ విజయాలని ఆయన పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ ద్వారా ఒక లక్షా 116 రూపాయల చొప్పున ఇస్తూ 15వేల నుంచి 20వేల మంది పేదింటి ఆడ పిల్లల పెండ్లిండ్లు జరిపించాం.ఈ అభివృద్ధి ఇంకా ముందుకు సాగాలంటే బీఆర్ఎస్ ను గెలిపించి మళ్ళీ మీ బిడ్డను ఆదరించండి అని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పథకాలు కొనసాగలంటే జాజాల సురేందర్ కు ఓటేయండి

**- 15 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితం**

**- ప్రాణాలు లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేశా**

**- 50 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదు**

**- ప్రస్తుతం జిల్లాకో మెడికల్ కళాశాల**

**రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు**

కామారెడ్డి, నవంబర్ 15, సూర్య :ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యేగా సురేందర్ ను గెలిపిస్తే ధరణి, దళిత బంధు, రైతుబంధు వంటి పథకాలు ఉంటాయని, లేకుంటే ప్రజలే ఆలోచించుకోవాలని టిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎల్లారెడ్డి పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ 50 సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎంతో అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అడ్డంకులు పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు విద్యార్థులు ఎంతోమంది ఆత్మ బలిదానాలు చేసుకున్నారని 15 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం అనంతరం 33 పార్టీల పొత్తుతో సమ్మెలు సకలజనుల, ఉద్యోగులు విద్యార్థులు సుదీర్ఘ పోరాటం చేస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు కృషి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి జరుగుతుందని అంతకుముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో నష్టపోయామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని తాగునీరు సాగునీరు వంటి పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు బంధు, రైతు బీమా 200 రూపాయలు ఉన్న పెన్షన్ను రెండు వేల రూపాయలకు ఆసరా పెన్షన్ గా మార్చుకున్నామని అన్నారు. అలాగే ఒంటరి మహిళలకు వితంతువులకు పెన్షన్లను అందజేస్తున్న ప్రభుత్వం కేవలం బారాస ప్రభుత్వం అని కేసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణలో కేవలం మూడు నాలుగు మెడికల్ కళాశాలలు ఉండేవని నేడు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాకు ఒక మెడికల్ కళాశాల 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశామని ప్రతి సంవత్సరం పదివేల మంది డాక్టర్లు బయటకు వచ్చి ప్రజలకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ జహీరాబాద్ ఎంపీ బీవీ పాటిల్ తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక నాయకులు మధుసూదనా చారి జిల్లా పరిషత్ చైర్మన్ రాజు శోభ మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే నేరేళ్ల ఆంజనేయులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు జెడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

**ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అంటూ..**

**రైతులను నట్టేట ముంచుతున్నారని..**

**రైతులకు ఉచిత ఎరువులు అందిస్తామని చెప్పి ఇప్పటికీ**

**ఆ హామీని నెరవేర్చక పోయారన్నారు...**

**.....బిజెపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ**







నిజామాబాద్, నవంబర్ 15 (సూర్యా న్యూస్)బాన్సువాడ నియోజకవర్గంలో బారాసఅభ్యర్థి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా 11వేల డబుల్ బెడ్ రూమ్ఇండ్లను ఇచ్చామని గొప్పలు చెబుతున్న ఇండ్ల లబ్ధిదారులకు మాత్రం పట్టా అందించడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని పట్టాలు అందిస్తే బారాస పార్టీ బండారం బయటపడుతుందని భాజపా అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ అన్నారు. రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయలేదని, డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరిట ఇసుక అమ్ముకున్నారని, 4లక్షల 20,కొందరికి 4లక్షలు ఇచ్చారన్నారు.బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా బాన్సువాడ మండలంలోని గోపాల్ తండా, కోనాపూర్, సంగోజిపేట్, హన్మజీపేట్ గ్రామాల్లో యెండల లక్ష్మీనారాయణ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార సభలో ఎన్నికల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి అంటూ రైతులను నట్టేట ముంచుతున్నారని రైతులకు ఉచిత ఎరువులు అందిస్తామని చెప్పి ఇప్పటికీ ఆ హామీని నెరవేర్చక లేకపోయారని, రైతుకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి వాయిదాల పద్ధతిలో రుణమాఫీతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కేవలం తన కుటుంబ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసమే 30 ఏళ్లుగా స్వార్థ రాజకీయాలు చేస్తూ నియోజకవర్గంలో ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛను కూడా కల్పించలేకపోయారన్నారు. పేపర్ లీకేజ్ తో నిరుద్యోగ యువత భవిష్యత్తును అంధకారంచేశారని, నిరుద్యోగ యువత కోసం నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. కరోనాతో దేశ ప్రజలు అల్లాడుతున్నారని మూడు సంవత్సరాలుగా ప్రతి ఒక్కరికి 10 కిలోల రేషన్ బియ్యాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ అందించి కరోనా వ్యాక్సిన్ ను ఉచితంగా అందించారన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఒక జీతం తీసుకుంటూ ముగ్గురు పనిచేస్తున్నమని నియోజకవర్గ ప్రజలకు బురిడీ కొట్టే మాటలు చెబుతున్నారని నియోజకవర్గ ప్రజలు పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పే మాటలు నమ్మతలేరన్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు కేవలం పార్టీ కార్యకర్తలకు వారి అనుచరులకే సంక్షేమ పథకాలను కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్ అర్సపల్లి సాయి రెడ్డి, కోణాల గంగారెడ్డి, దత్తపురం సాయిబాబా, శంకర్ గౌడ్,ముత్యాల సాయి బాబా, రాజాసింగ్, సాయి రెడ్డి, కొండను గంగారం బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# "మార్పు" కాంగ్రెస్ కు కలిసొచ్చేనా.





## బి6 గ్యారంటీలపైనే ఓటర్ల దృష్టి

## బికీలకంగా మారిన మైనారిటీ ఓట్లు..

ఆర్మూర్ ,నవంబర్ 15(సూర్య న్యూస్) ఆర్మూర్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు రోజురోజుకు మారుతున్నాయి."మార్పు" కోరుకునే దిశగా ఓటర్లు మొగ్గు చూపుతున్నారనే వాదన రాజకీయ విశ్లేషకుల్లో బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారంటీ పథకాల హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయనే చెప్పుకోవచ్చు. దీనికి తోడు ప్రజల్లో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత. అలాగే నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మైనారిటీ, క్రిస్టియన్, బిసి బంధు, రెండో విడత దళిత బంధు పథకంలో నిర్లక్ష్యం వహించారనే విషయాన్ని బాహటంగానే విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందకపోవడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కలిసొచ్చే అవకాశంగా భావిస్తున్నారు. దీనికి తోడు ఆర్మూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గం ఏర్పాటు చేయకపోవడం, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులను నియమించకపోవడం పట్ల నాయకులు, ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ప్రస్తుతం ఆర్మూర్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి బరిలో నిలిచారు. గత 2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో సైతం ఆయన బిజెపి పార్టీ నుండి పోటీ చేసి ఓటమి చవిచూచారు.అయితే ఈసారి జరిగే ఎన్నికలలో పార్టీ మారి కాంగ్రెస్ నుండి పోటీ చేయడంతో "మార్పు" కలిసొచ్చేనా అని పలువురు రాజకీయ పండితులు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాప కింద నీరులా బలపడుతుందనే వాదన కూడా ఉంది. స్థానికుడు అనే భావనతో పాటు గత ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయిన సానుభూతి కూడా ఆయనకే దక్కుతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అయితే 2014, 2018 ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా ఎదురులేని శక్తిగా ఎదిగింది. అనంతరం ప్రత్యేక దృష్టి సారించిన అధిష్టానం ప్రతిపక్షం లేకుండా చేయడంలో నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా రాష్ట్ర స్థాయిల్లో పక్కాగా అమలుపరిచిన అధికార పక్షం సఫలీకృతమైందని చెప్పుకోవచ్చు. సీఎం స్థాయి నుండి ఎమ్మెల్యే వరకు వివిధ పార్టీలకు చెందిన ప్రతిపక్ష నాయకులను ప్రజా ప్రతినిధులను తమ గుప్పిట్లో పెట్టుకున్న విషయం విధితమే. అదే కోణంలో ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గాల్లోనీ పలువురు కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులను టిఆర్ఎస్ లోకి మార్చుకున్నారు. తమ పార్టీలోకి వస్తే భవిష్యత్తులో సముచిత స్థానాలు కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆయా పార్టీల నేతలు మొగ్గు చూపారు. అయితే 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనపై ప్రజల్లో ఆసక్తి సల్లగిల్లినట్లు తెలుస్తోంది. సంవత్సరాలు గడిచినప్పటికీ వారిలో ఆశలు చిగురించకపోవడంతో అసంతృప్తితో కాలం వెళ్లదీసినట్లు పలువురు నేతలు పేర్కొంటున్నారు. కాగా 2023 సంవత్సరంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో "మార్పు" కావాల్సిందేనని ప్రజలు దృఢ నిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చూపిన ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలు ఆసక్తి కనపరుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. మహాలక్ష్మి పథకం ద్వార్ నెలకు 2500 ఆర్థిక సహాయం, గృహజ్యోతి కింద 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలం ఐదు లక్షల రుణ సహాయం వంటి పథకాలు మహిళలను ఆకట్టుకుంటున్నాయి.అంతేకాకుండా వితంతు, వికలాంగులు, బీడీ కార్మికులు తదితరులకు నాలుగు వేల పింఛన్లు, రైతు భరోసా ద్వారా ఎకరానికి ఏడాదికి 15,000 చెల్లిస్తామని స్పష్టం చేశారు.అయితే ఆర్మూర్ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 6 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక లక్ష 9 వేల మహిళ ఓటర్లు ఉండగా,97 వేలమంది పురుషులు ఉన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో మహిళ ఓటర్లు అధికంగా ఉండటం గమనార్హం. అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించే స్థాయి వారికే దక్కుతుంది.

లికీలకంగా మారిన మైనారిటీ ఓట్లు...

బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి అభివృద్ధికి తోడ్పాటు అందించినప్పటికీ ఇప్పుడు జరిగే ఎన్నికలలో మైనారిటీ ఓట్లు కీలకంగా మారనున్నాయి. ఆర్మూర్ నియోజకవర్గంలో ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన వారు సుమారు 50 వేల ఓట్లు కలిగి ఉన్నారు. దీంతో అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయించే దిశలో కీలకంగా మారారు. ప్రభుత్వం ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ వర్గాల వారికి మసీదులు, చర్చిల నిర్మాణంతో పాటు స్మశాన వాటికలకు ప్రహరీ గోడల కోసం నిధులు మంజూరు చేసింది. అయితే కొంతమేరకు నిర్మాణాలు అసంపూర్తిగా మారాయి. పూర్తిస్థాయిలో నిధులు కేటాయించలేదని ఆరోపణ సైతం ఆయా వర్గాల్లో వినిపిస్తోంది.దీనికి తోడు రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మైనారిటీల ఓట్లు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతాయనే అభిప్రాయం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ విధంగా ఆర్మూర్ నియోజకవర్గంలో మైనారిటీ ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి దోహద పడుతుందని బాహటంగానే చర్చించుకుంటున్నారు. ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గ ప్రజల మనోభావాలు మాత్రం కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనప్పటికి ఈసారి జరిగే ఎన్నికల్లో "మార్పు" అనివార్యమేనని నియోజకవర్గం ఓటర్లు తమ అభిప్రాయాలను స్పష్టంచేస్తున్నారు. డిసెంబర్ 3న వెలువడే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే మరి.

# హస్తం గుర్తుకు ఓటు .. మీ జీవితాలకు వెలుగు



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 15(సూర్య మేజర్న్యూస్): హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని అప్పుడే మీ జీవితాలకు వెలుగులు వస్తాయని బాన్సువాడ కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీంధర్రెడ్డి సతీమణి మంజులారెడ్డి అన్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ప్రజలకు వివరించారు. బుధవారం నియోజకవర్గంలోని నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్దేవ్ పల్లి, నెమ్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారం చేస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏనుగు రవీందర్ రెడ్డిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని ఓటర్లకు వివరించారు. ఒక అవకాశం ఇచ్చి రవీందర్ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్తామన్నారు. ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు గ్రామాలు పర్యటిస్తున్నారని, ఏ గ్రామంలో చూసినా ప్రజల బ్రహ్మరథం పడుతున్నారన్నారు. కాంగ్రెస్ను గెలిపించుకుని తమ జీవితాలు బాగు చేసుకోవాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. ప్రచారాలలో ఆమెకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బొమ్మందేవ్పల్లి, నెమ్లి, గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ప్రచారంలో ఆమెతోపాటు నసురుల్లాబాద్ పార్టీ మండల అధ్యక్షులు విజయ కుమార్రెడ్డి, పిసిసి డెలిగేట్ కూనిపూర్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు ప్రతాప్ సింగ్, బొమ్మందేవ్పల్లి గ్రామ సర్పంచ్ అన్నం సత్యనారాయణ, నసురుల్లాబాద్ గ్రామ సర్పంచ్ అరిగే సాయిలు, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు, మండల పరిధిలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.